### బాధితులకు అండగా

# సీఎం సహాయ నిధి



## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**బాపట్ల–నవభూమి:** బాధితులకు అండగా సీఎం సహాయ నిధి భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని,పేద మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిది ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడుకి బాధితుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులును ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు.ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన సిఎం చంద్రబాబుకు,ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

### గోవా బీచ్‌కు ధీటుగా సూర్యలంక బీచ్‌ను

# తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**బాపట్ల–నవభూమి :** గోవా బీచ్‌కు ధీటుగా బాపట్ల సూర్యలంక బీచ్‌ను తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సూర్యలంక బీచ్‌ను రానున్న రోజులలో సుందర నందనంగా తీర్చిదిద్ది పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు బీచ్‌లో సకల సౌకర్యాలు కల్పిస్తామన్నారు.బీచ్‌లోకి జంతువులు ప్రవేశించి అపరిశుభ్రం కానివ్వకుండా ఫెన్సింగ్ ఏర్పాట్లు చేసి మూడు ప్రాంతాల్లో గేట్లు ఏర్పాటు చేస్తామన్నారు.అదేవిధంగా పార్కింగ్ కోరకు షెడ్లను నిర్మించి టోల్ గేట్ రుసుము తీసివేస్థామని పర్యాటకులకు ప్రత్యేక ఏర్పాట్లు కల్పిస్తామన్నారు. ఏడాదిలో నాలుగు సార్లు బీచ్ ఫెస్ట్,యూత్ ఫెస్ట్ వంటి సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 24 గంటల పాటు బీచ్‌లో ప్రైవేటు సెక్యూరిటీ ఏర్పాటు చేస్తామన్నారు.అదేవిధంగా 15 మంది గజ ఇతగాళ్ళను ఏర్పాటు చేసి స్నానాల సమయంలో ప్రమాదాలు గురి కాకుండా పర్యవేక్షిస్తామన్నారు. బాపట్ల సూర్యలంక మార్గంలో నగరవనం అభివృద్ధి చేసి పర్యాటకులను ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపే విధంగా అక్కడ ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.గత ప్రభుత్వంలో చేపట్టిన ఫిష్ ఆంధ్రా లక్ష్యం నెరవేరలేదని సూర్యలంక బీచ్‌లో ఉన్న షాపులను పూర్తిగా తొలగించి ఒకే చోట వాటిని నిర్మించి ప్రస్తుతం ఉన్న వాళ్ళకి అద్దెకి ఇవ్వడం జరుగుతుందన్నారు.బీచ్‌ను సువిశాల సుందరంగా తీర్చిదిద్దే క్రమంలో ఈ షాపులను అక్కడ నుంచి తొలగించాల్సి వస్తుంది అన్నారు.వీటన్నిటికీ మూడు కోట్లు ఖర్చవుతుంది అన్నారు.అందుకు అవసరమైన నిధులను సమకూర్చేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు.






నవభూమి

జిల్లా అనుబంధం

24 నవంబర్,2024 ఆదివారం|పేజీలు:6

www.epaper.navabhoomi.in


### పుట్టపర్తిలో గవర్నర్

# అబ్దుల్ నజీర్‌తో భేటీ

### రాష్ట్రమంత్రి సవిత,ఎమ్మెల్యే పల్లెసిందూర,మాజీమంత్రి డాక్టర్ పల్లెరఘునాథ్ రెడ్డి



**అనంత పురం నవంబర్23 నవభూమి** పుట్టపర్తి లో భగవాన్ శ్రీసత్యసాయిబాబా 99వ జన్మదిన వేడుకలకు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుట్టపర్తికి విచ్చేసిన గవర్నర్ కు రాష్ట్ర బీసీ చేనేత శాఖ మంత్రి ఎస్ .సవిత, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,హిందూపురం పార్లమెంట్ టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొర్లకుంట ఆంజనేయులు గవర్నర్ కు ఘన స్వాగతం పలికారు. సత్యసాయి బాబా ప్రశాంతి నిలయం లో జరిగే సత్యసాయి 99 జన్మదిన వేడుకలకు ప్రత్యేక ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ నజీర్ కు పుట్టపర్తి ప్రశాంతి నిలయం వద్ద రాష్ట్ర మంత్రి సవిత, ఎమ్మెల్యేలు పల్లె సిందూర రెడ్డి,ఎమ్మెస్ రాజు ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గవర్నర్ కు పుష్ప గుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. గవర్నర్ కు ఎమ్మెల్యే పల్లె సింధూర చిన్న మెమెంటో ను బహుకరించారు. వీరితో పాటు గవర్నర్ ను కలిసిన వారిలో కూటమి పార్టీ నాయకులు కొండమ రాజు ,జ్యోతి ప్రసాద్ ,లాయర్ హరి కృష్ణ,సూరి, సామకోటీ ఆదినారాయణ తదితరులు ఉన్నారు. అక్కడి నుంచి ప్రశాంతి నిలయంలో జరిగే బాబా వేడుకల్లో గవర్నర్ తో పాటు మంత్రి, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి పాల్గొన్నారు.



## పిఏసి ఛైర్మన్, ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల,మంత్రి దుర్గేష్‌ను కలిసిన దెందులూరు జనసేన నాయకులు

### మంత్రులను కలిసిన దెందులూరు జనసేన ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు. లక్ష్మి దంపతులు





**దెందులూరు నవంబర్ 23 నవభూమి** జనసేన .టిడిపి కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి పూర్తిస్థాయిలో పనిచేస్తుందని మంత్రిగా మీరు బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అక్రమ రేషన్ కట్టడైందని పేదలకు సక్రమంగా పథకాలు అందుతున్నాయని దెందులూరు నియోజకవర్గం జనసేన ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు. దెందులూరు నియోజకవర్గం వీర మహిళా నియోజకవర్గ నాయకురాలు కొఠారు లక్ష్మి అన్నారు. అమరావతి తాడేపల్లిలోని సచివాలయంలో జనసేన పార్టీ పి.ఎ.సి(ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎకౌంటు కమిటీ) ఛైర్మన్. పులపర్తి ఆంజనేయులు. ఏలూరు జిల్లా ఇంఛార్జ్ మంత్రి,రాష్ట్ర పౌరసరఫరాలు,వినియోగదారుల వ్యవహారాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ .జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర సినిమాటోగ్రఫీ,పర్యాటక మరియు సాంస్కృతిక శాఖామాత్యులు శ్రీ కందుల దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు. కొఠారు లక్ష్మీలు మంత్రులను కలిసి వారి కి బోకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మహారాష్ట్ర ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారు

### బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్

**నెల్లూరు,నవంబర్ 23,(నవభూమి)::**మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా నెల్లూరు నగరంలోని ఫతేఖన్ పేట్ ఉన్న బిజెపి స్టేట్ లీగల్ సెల్ మెంబర్ దాసరి రాజేంద్ర ప్రసాద్ కార్యాలయంలో స్వీట్స్ తినిపించుకోవడం సంబరాలు జరుపుకున్నారు. అనంతరం చిలక ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పన్నిన కుల రాజకీయాల కుతంత్రాలను మహారాష్ట్ర ప్రజలు తిప్పికొట్టి గట్టి గుణపాఠం చెప్పారని,రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ లీగల్ సెల్ నెంబర్ దాసరి రాజేంద్రప్రసాద్,ధార్మిక సెల్ జిల్లా అధ్యక్షులు పూనమల్లి రామకృష్ణ,న్యాయవాదులు సునీల్, నాగేంద్ర,చిలకా ప్రదీప్,రాము,తదితరులు పాల్గొన్నారు



### రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తక్కువ పెట్టుబడితో

# ఎక్కువ లాభాలు పొందాలి

◆ పథకాలను రైతులు వినియోగించుకుని అభివృద్ధి చెందాలి






**దెందులూరు నవంబర్ 23 నవభూమి** రైతులు తప్పనిసరిగా యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందుతూ ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని ఏలూరు జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎస్ రామ్మోహరావు అన్నారు. దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండల పంచాయతీ పరిధిలోని లక్ష్మీ పురం(దిబ్బగూడెం) లో రైతులకు. ఉద్యాన పంట వేసిన రైతులతో ఉద్యాన శాఖ సహాయకులకు ,ఉద్యాన వన శాఖ అధికారులు వివిధ పథకాలు గూర్చి వివరించారు.అదే విధంగా అభ్యుదయ రైతు అయినటువంటి ఉప్పలపాటి చక్రపాణి. వక్క, ఫామ్ ఆయిల్, మిరియాలు తోటలను సందర్శించి ఉద్యానవన శాఖ అధికారుల బృందం పంట యాజమాన్య పద్ధతులు గూర్చి మరియు అధిక దిగుబడులు చేపట్టేలా రైతు విజ్ఞాన యాత్ర పై వివరించడం జరిగింది.కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎస్ రామ్మోహన్ రావు.జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి పి రవికుమార్.రిటైర్డ్ సైంటిస్ట్ కాళిదాసు. ఏలూరు రూరల్ . మరియు దెందులూరు కైకలూరు మండలాలకు చెందిన ఉద్యానవన శాఖ అధికారి కరణ్. పెదవేగి ఉద్యానవన శాఖ అధికారి ఎం రత్నమాల. ఇతర ఉద్యాన అధికారులు,సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోండి

### సర్వసభ్య సమావేశంలో గళం విప్పిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్

**నెల్లూరు,నవంబర్ 23,(నవభూమి)::**నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని జాఫర్ సాహెబ్ కెనాల్,మైపాడు రోడ్డు విస్తరణల మీద ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గళం విప్పారు.గత ప్రభుత్వంలో మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కెనాల్ ప్రాంతంలో 80అడుగుల రోడ్డు,కెనాల్ రివిట్మెంట్,వాకింగ్ ట్రాక్, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టారని తెలిపారు.అయితే రివిట్ మెంట్ వర్క్,వాకింగ్ ట్రాక్ నిర్మాణాలు ఇంకా పెండింగ్ దశలో ఉన్నాయని, రివిట్మెంట్ పెండింగ్ పనులను ఇరిగేషన్ అధికారులు ఎప్పుడులోగా పూర్తి చేస్తారో సమాధానం చెప్పాలని కోరారు.అలాగే వాకింగ్ ట్రాక్,బ్యూటిఫికేషన్ అభివృద్ధి చేసే పనుల్లో ఎందుకు జాప్యం జరుగుతుందో తెలియజేయాలన్నారు.వాకింగ్ ట్రాక్ నిర్మాణం జరిగిన ప్రాంతం ఇరిగేషన్ పరిధిలోనిదా..?కాదా..? అన్న విషయంపై అధికారులు వివరణ ఇవ్వాలని కోరారు.ముఖ్యంగా అభివృద్ధిలో భాగంగా జాఫర్ సాహెబ్ కెనాల్ రివిట్ మెంట్ వాల్ ప్రక్కన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసిన ప్రదేశంలో 200బంకులు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారని,బంకులు ఏర్పాటుతో ఆప్రాంతంలో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు.ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు జాఫర్ సాహెబ్ కెనాల్ ఎన్ కోరి కు వెళ్ళి వివరాలు తెలియజేస్తామని ఇరిగేషన్ అధికారులు సమాధానమిచ్చారు. అధికారులు ఇచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా లేవని,గత వారం పది రోజుల కిందట మైపాడు రోడ్డు జాఫర్ సాబ్ కెనాల్ కాలువపై ఆక్రమణలు జరుగుతున్న విషయం పేపర్లో కూడా వచ్చిందని,దీనిపై ఇంతవరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి అధికారులను కోరారు.



# విద్యార్థులకు ఆటలతో మానసిక,శారీరక ఉల్లాసం

◆ భాష్యంస్కూల్లో ప్లే ఐటమ్స్‌ను ప్రారంభించిన డీఎస్పీ

**ఎమ్మిగనూరు, నవంబరు,23 (నవభూమి):** విద్యార్థులకు ఆటల వల్ల మానసిక, శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయని ఎమ్మిగనూరు డీఎస్పీ సురేంద్రబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం ఎలిమెంటరీ స్కూల్లో సీఈవో అనిల్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో విద్యార్థులు ఆటలాడుకోవటానికి నూతనంగా ఏర్పాటు చేసిన ప్లే ఐటమ్స్ ను డీఎస్పీ సురేంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కింద స్థాయి నుంచే విద్యతో పాటు వారిలో శారీరక శక్తిని పెంచే విధంగా చూడాలన్ని చెప్పారు. విద్యార్థులకు క్లాసులతో పాటు ప్రత్యేక సమయం ఇచ్చి వారిని ఆటలు ఆడుకోవటానికి ప్లేఐటమ్స్ ఏర్పాటు చేయటం చాల సంతోషంగా ఉందని తెలిపారు. ప్లే ఐటమ్స్ దగ్గర పిల్లలతో పాటు ఉపాధ్యాయులు ఉండేల చూసుకోవాలని సూచించారు. పిల్లలను చూస్తుంటే నా చిన్ననాటి బాల్యం గుర్తుకు వస్తోందని, అయితే అప్పుడు మాకు ఎలాంటి సౌకర్యాలు లేకున్నా కష్టపడి చదువుకున్నామని, ఇప్పుడు అన్ని వసతులు విద్యార్థులకు ఉన్నాయని బాగా చదువుకోవాలని చెప్పారు. పిల్లలకు కింది స్థాయి తరగతి నుంచే భోధన అర్థం అయ్యేల బోధించాలని పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మాచాని కవిత డిఎస్పీ సురేంద్రబాబు, కోసిగి సీఐ మంజునాథలకు శాలువ కప్పి, జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.





## మాల కార్పొరేషన్ డైరెక్టర్ అభినందించిన ఉప్పలగుప్తం టిడిపి నాయకులు



**ఉప్పలగుప్తం(నవభూమి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజవర్గం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజు నియోజవర్గంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన చెల్లి అశోక్ శనివారం ఉప్పలగుప్తం సీనియర్ నాయకులు పెయ్యల దుర్గారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు ఈ కార్యక్రమంలో మధుర ప్రతాప్, వంగలపూడి నరసింహమూర్తి, గేడ్డం మోహన్, తదితరులు పాల్గొన్నారు


## యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ యాదవ్‌కు ఘనసన్మానం



**దెందులూరు నవంబర్ 23 నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా దెందులూరు మండలం దెందులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నేత టీఎన్ఎస్ఎఫ్ ఏలూరు పార్లమెంట్ అధ్యక్షులు పెను బోయిన మహేష్ యాదవ్‌ను ఏలూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ పుట్ట మహేష్ కుమార్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించినందుకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, యాదవ యువ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాట్రు బాలకృష్ణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నందిగం బాబి , మాగంటి హేమ సుందర్ తదితరులు పాల్గొన్నారు..

## బావూడ చైర్మన్ సలగలను సన్మానించిన ఎంపీడీవో

**బాపట్ల–నవభూమి–:** బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చ్కెర్మన్‌గా నియమితుల్కెన సలగల రాజశేఖర్ బాబుని బాపట్ల ఎంపీడీవో బాబురావు అయన కార్యాలయంలో శాలువా పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.కష్టపడి అంచెలు అంచెలుగా ఎదిగి తనకు కంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ నమ్మకం అయినా నాయకునికి బావూడా ఛ్కెర్మన్ పదవి దక్కడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్ అండ్ ఆర్డి పులి శరత్‌బాబు,ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



### ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే

# మా ప్రభుత్వ ధ్యేయం

- ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.19 లక్షలు: ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె
- చేతుల మీదుగా 13 మంది లబ్ధిదారులకు చెక్కుల అందజేత
- ఆపదలోఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి అండ



**అనంతపురం నవంబర్ 23 నవభూమిబ్యూరో:** రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని అన్నారు.పుట్టపర్తి లోని ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం పుట్టపర్తి నియోజకవర్గం లోని 13 మంది లబ్ధిదారులకు సుమారు 19 లక్షల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,కష్టాల్లో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ఆర్థిక భరోసాను ఇచ్చారని పేర్కొన్నారు. ఆరోగ్య వంతమైన వ్యక్తులతోనే ఆనందమయ సమాజం సాధ్యమన్నారు. కుటుంబం ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబ సభ్యులందరూ ఆనందంగా ఉంటారని కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలైతే కుటుంబం మొత్తం చెందుతుందన్నారు. పేదలకు కష్టం వచ్చినప్పుడు వారికి అన్నీ విధాలుగా ఇంటి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని గుర్తు చేశారు. అనారోగ్యానికి గురై కష్టాల్లో ఉన్న కుటుంబానికి ఆసుపత్రి ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటను ప్రస్తుతం నెరవేర్చారని తెలిపారు .మనిషి సంపూర్ణంగా కోలుకోవాలని వారు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు కావాలన్నదే ఈ కూటమి ప్రభుత్వం ఆశయం అన్నారు. అలాంటి కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థిక భరోసాను ఇస్తున్నారని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని బుక్కపట్నం చెందిన చీకటి నరేష్ కు 4,00,165 రూపాయలు, వెంగళమ్మ చెరువు చెందిన ఈడిగ నీళ్ల రమణకు రూ.5 లక్షల 13 వేల 134లు, పాముదుర్తి కాలసముద్రం రామక్క 18,000 ఓడి చెరువు మండలం కొండకమార్లకు చెందిన అల్లాబకేష్ 2,17 ,500 లు, ఓడి చెరువు డేరంగుల ఆదర్శ్ 45000 కొండకమర్ల కొలిమి ముంతాజ్ వలీ ఖాన్ 2,24,100 లు, పెగోళ్ల శంకరమ్మ రూ.1,53,930 లు మంత్రి , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.

# పేదలకు పెన్నిధి సీఎం సహాయనిధి

### ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే రాము,సిడబ్ల్యుసిచైర్మన్ రావి
- కష్టకాలంలో ఆదుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన..బాధిత కుటుంబాలు





**గుడివాడ నవంబర్23:** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో గుడివాడ రూరల్, నందివాడ మండలాల పరిధిలోని 3 బాధిత కుటుంబాలకు ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే రాము రూ.3.65లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు.వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అనేక విధాలుగా ప్రభుత్వం అందిస్తున్న సహాయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రూరల్ మండలం మోటూరు గ్రామానికి చెందిన తాడిచెట్టు రమణకుమారికు రూ.1.02 లక్షలు..బిల్లపాడు గ్రామానికి చెందిన చింత పుష్ప కుమారికు రూ1.10లక్షలు.. నందివాడ మండలం వెన్ననపూడికి చెందిన సూరపనేని ఝాన్సీ రాణి లకు మంజూరైన రూ.1.62 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రాము, రావి బాధిత కుటుంబాలకు అందజేశారు. కష్టకాలంలో తమను ఆదుకున్న ప్రభుత్వానికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడిన గౌతమ్ ఆధానిని వెంటనే అరెస్ట్ చేయాలి: సిపిఎం నాయకులు బివి.శ్రీనివాసరావు





**గుడ్లవల్లేరు 23:-** సౌర విద్యుత్ కొనుగోలు లో తీవ్ర అవినీతికి పాల్పడిన గౌతమ్ ఆధానిని వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఇచ్చిన పిలుపులో భాగంగా గుడ్లవల్లేరు మండలంలో గుడ్లవల్లేరు సిపిఎం ఆధ్వర్యంలో గుడ్లవసల్లేరు సెంటర్ అంగలూరు గూడెం సెంటర్ లలో నిరసన ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం భాద్యులు బివి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో వక సారి ఇదే విధంగా కుంభకోణం బయట పడినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇప్పుడు అమెరికాలో కేసు నమోదైనా స్పష్టంగా కాంటాక్ట్ పేరు సంబంధిత వ్యకుల వివరాలు అన్ని వున్నా,మన రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు విషయం గానీ పవన విద్యుత్ కాంట్రాక్ట్ ఒప్పందాలు ఇతర ఒప్పందాలు రద్దు చేయక పోవడం సిగ్గు చేటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సానుభూతి పరులు మేకల ఏసురత్నం చిలుముల కృష్ణ,కొడాలి సతీష్,కొడాలి నాని,మామిడి హితేష్,మామిడి రాంబాబు తంగిరాల జస్వం త్,దారం నిరంజనరావు,నత్త రాంబాబు,దాసి శ్రీనివాసరావు,ఎమ్.శ్రీనివాసరావు,పాల్గొన్నారు

# ఖండాంతరాలు దాటిన జగన్ అవినీతి - ఎన్టీఆర్ జిల్లా ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి బాణవతు ఫణి



**గన్నవరం, నవంబర్ 23 :** అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్ దోచుకున్న సంపదలు చూస్తా ఉంటే దేశమే కాకుండా యావత్ ప్రపంచమే ముక్కున వేలు వేసుకుంటున్నాయి అని ఎన్టీఆర్ జిల్లా ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి బాణవతు ఫణి మండిపడ్డారు. శనివారం ఒక ప్రకటనలో ఆయన ఈ విధంగా పేర్కొంటు.. అధికారంలో ఉన్నప్పుడు ఆంధ్రాని అదాని ఆంధ్రగా మారుద్దాం అని చూసిన జగన్ బాగోతం అమెరికాలోని బ్రూక్లిన్ కోర్టులో బయటపడిందని అన్నారు. ప్రకృతి వనరులతో వ్యాపారం చేసి ప్రపంచంలో అపర కుబేరుడు గా మారిన అదానికి మన రాష్ట్రం నుండి 7వేల మెగావాట్ల విద్యుత్ ఆంధ్రప్రదేశ్ కు అందించడానికి 1750 కోట్ల లంచం అందినట్టు అమెరికాలోని (ఎఫ్.బి.ఐ) ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ తెలిపిందని, అదాని సమస్త భారత దేశంలో నాలుగు రాష్ట్రాల్లో చతిస్గడ్, ఒరిస్సా, తమిళనాడు తో పాటు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తికి 2029 కోట్ల లంచం ఇవ్వగా అందులో ఒక్క జగన్ రెడ్డి తీసుకున్న లంచం అక్షరాల 1750 కోట్లు, ఒక్కొక్క మెగా యూనిట్కు జగన్ రెడ్డికి అందిన లంచం 25 లక్షలు. 2021, సెప్టెంబర్ లో అదాని తాడేపల్లి ప్యాలెస్కు వచ్చినప్పుడు వీరి మధ్యన ఆ ఒప్పందం కుదిరినట్టు సమాచారం. రాష్ట్రం, దేశమే కాకుండా విదేశాల్లో కూడా జగన్ రెడ్డి అవినీతి బయటపడటం రాష్ట్రానికి తలపంపులుగా మారే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.

## క్రీడల అభ్యున్నతి క్రీడాకారులను ప్రోత్సహించడంలో కూటమి ప్రభుత్వం

# అధిక ప్రాధాన్యతనిస్తుంది

- ఏకగ్రీవంగా ఎన్నికైన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన యలవర్తి
- నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..ఏపీ సిడబ్ల్యుసి చైర్మన్ రావి
- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేలా తమ కమిటీ పని చేస్తుంది: వైస్ చైర్మన్ యలవర్తి

**గుడివాడ-నవభూమి:** కూటమి ప్రభుత్వంలో క్రీడలకు అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని... అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రారంభమైన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియానికి పూర్వవైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏపీ సిడబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి..ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. శనివారం జరిగిన ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నికల్లో వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం అధికారికంగా ప్రకటించారు.. ముందుగా నియామక పత్రాలు అందజేసిన ఎలక్షన్ ఆఫీసర్.. అనంతరం కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్, పర్వతనేని జగన్మోహన్రావు విగ్రహాలకు ఎమ్మెల్యే రాము,రావి,యలవర్తి మరియు నూతన కమిటీ సభ్యులు పూలమాలలతో నివాళులర్పించారు. వైస్ చైర్మన్ యలవర్తి, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రాము, రావి, పూలమాలలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ..అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా ఆవిర్భవించిన ఎన్టీఆర్ స్టేడియానికి పూర్వ వైభవం తీసుకురావడంలో మనందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ స్టేడియం కమిటీకు ...ఏకగ్రీవంగా ఎన్నికైన యలవర్తి ప్యానల్ కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో స్టేడియం అభివృద్ధికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సిడబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ స్టేడియం ద్వారా యువ క్రీడాకారులను ప్రోత్సహించేలా ఎందరో మహానుభావులు పనిచేశారన్నారు. రాబోవు రోజుల్లో ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడలను ప్రోత్సహించేలా విరివిగా క్రీడా పోటీలను నిర్వహించాలని కమిటీ సభ్యులకు రావి సూచించారు. కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టేడియం అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మహానుభావులు ఆకాంక్షలకు అనుగుణంగా... యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తూ.. మట్టిలో మాణిక్యాలను గుర్తించేలా.. తమ కమిటీ పని చేస్తుందన్నారు. ప్రత్యేక స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి.. స్టేడియం కీర్తి ప్రతిష్టలు దశ దిశలా వ్యాపించేలా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్ లను కూటమి నేతలు, అభిమానులు గజ మాలలతో ఘనంగా సన్మానించారు. కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన అట్లూరి భవాని ప్రసాద్, గోగినేని వెంకటరత్నం, గుండిమెడ రాఘవేంద్రరావు, మున్నలూరి లక్ష్మీణరావు, మాగంటి వీరభద్రరావు, ప్రవీణ్ కుమార్ జైన్, దోప్పలపూడి రవి, వల్లభనేని ప్రసాద్, పర్వతనేని రూపలావణ్య, పొట్లూరి వంశీ కృష్ణ, నర్రా రత్న శేఖర్, అట్లూరి శ్రీదేవిలను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ తాసిల్దార్ రామకోటేశ్వరరావు, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, టిడిపి నాయకులు చింతయ్య,విర్ల వెంకటేశ్వరరావు, వసంతవాడ దుర్గారావు, చేకూరు జగన్ మోహన్ రావు, పొట్లూరి కృష్ణారావు, అల్లాడ శ్రీనివాస్, నేషనల్ కోకో రిఫరీ మడక ప్రసాద్, స్టేడియం జిమ్ కోచ్ మారేళ్ళ వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉద్యోగులు, వివిధ క్రీడా









విభాగాల కోచ్ లు, క్రీడాకారులు, కూటమి పార్టీల నాయకులు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల విద్యార్థులు సూర్యలంక బీచ్‌లో స్వచ్ఛత కార్యక్రమం

**బాపట్ల నవభూమి- :** ఎన్‌సిసి దినోత్సవంలో భాగంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు సూర్యలంక బీచ్‌లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనా రాణి తెలిపారు.సుమారు 40 మంది ఎన్‌సిసి విద్యార్థులు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు బీచ్ పరిసర ప్రాంతాల్లో పడివున్న ప్లాస్టిక్ ఇతర తినుబండారాల వ్యర్థ పదార్థాలను తీసివేసి బీచ్‌కు కొత్త అందాలను కూర్చారన్నారు.ముఖ్యంగా కార్తీక మాసంలో తీరాన్ని దర్శించే వేలాది మంది పర్యాటకుల సౌకర్యార్థం వారు ఈ పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు.చెత్త నిల్వ ఉన్న చోట వాతావరణం కలుషితమై యాత్రికులు అంటువ్యాధులకు గురయ్యే ప్రమాదముందని ముందు జాగ్రత్త చర్యగా ఈ స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని కళాశాల ఎన్‌సిసి అధికారి డాక్టర్ జి.వినయ్ కుమార్ ఆధ్వర్యంలో మెరైన్ పోలీసులు,స్విమ్మర్ పోలీసుల సహకారంతో నిర్వహించినట్లు ఆమె వివరించారు.



# శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

**బాపట్ల–నవభూమి–:** శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ విడుదల చేశారు. శాసనమండలికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను స్థానిక కలెక్టరేట్లో శనివారం ఆయన విడుదల చేశారు.ఉమ్మడి గుంటూరు పరిధిలోని బాపట్ల జిల్లాకు చెందిన 12 మండలాల నుంచి 20వేల 387 ఓట్లు నమోదయ్యాయన్నారు.అందులో 12,833 మంది పురుష ఓటర్లు ఉండగా,7,500 మంది మహిళ ఓటర్లు, ఇతరులు మరో నలుగురు ఉన్నట్లు ప్రకటించారు.ఇప్పటివరకు నమోద్కైన ఓటర్ల జాబితా వివరాలను ఆయన తెలిపారు.గ్రాడ్యుయేషన్ పొందిన వారంతా తమ ఓటు హక్కు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన చెప్పారు.గుంటూరు జిల్లా పరిధిలోని శాసనమండలి ఎన్నికలకు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం ఇన్చార్జి పర్యవేక్షకులు షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ విజయం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం

**అమలాపురం నవంబర్ 23. (నవభూమి ప్రతినిధి)** వాయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి నాలుగులక్షల పదివేల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ప్రియాంక గాంధి విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తంచేసారు. రాబోవురోజుల లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనేందుకు దానికి ప్రియాంక విజయం కార్యకర్తల లో ఉత్సాహాన్ని నింపుతుందని పలువురునాయకులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేసారు. అంబెద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కామన ప్రభాకర రావు అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్. అయితాబత్తుల సుభాషిణి ముషిణి రామకృష్ణారావు. బి ఎ జె డబ్ల్యు రెడ్డి బాబు. మహబూబ్ షకిలా . డాక్టర్ దేవరపల్లి రాజేంద్రబాబు యం లక్ష్మణ్ .వస్కబాబు . పటాన్ లతీఫ్ . వేరు వేరు ప్రకటనల లో హర్షం వ్యక్తంచేసారు .

# పబ్లిక్ బోరుకు మోటార్ బిగింపు

**మాడుగుల నవంబర్ 23 నవభూమి:** అనకాపల్లి జిల్లా మాడుగుల గ్రామంలో పబ్లిక్ బోరు ను తమ సొంత బోరు గా మార్చుకొని మోటార్ బిగించి ఇష్టానుసారంగా వాడుకుంటున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం .మాడుగుల మోదమాంబ కోలనీ లో ఎన్ ఎస్ ఆర్ గొడౌన్ వెనుక భాగంలో వున్న పంచాయితీ బోరును అక్కడ ఓ ఆసామి ఆ బోరుకు మోటార్ బిగించి ఇష్టానుసారంగా దర్జాగా వినియోగిస్తున్నారు. ఇక్కడి ప్రజలకు తాగునీటి సమస్యలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇక్కడ బోరు నిర్మించడం జరిగింది. దీన్ని కొంత మంది తమ సొంత బొరు గా ఇష్టానుసారంగా బోరు కు మోటార్ బిగించడం ఏమిటని ఇక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ నాయకులు సహాయ సహకారాలతో గత ఏడాది కి పైగా ఇదే పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడి బోరు పరిస్థితిని గమనించి మోటార్ ను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధితుల

# కుటుంబాలను ఆదుకుంటాం

- ప్రమాదంలో చనిపోయినవారికి రూ5 లక్షల చొప్పున పరిహారం:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్
- బాధితకుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు:ఎంపీ
- గాయపడిన వారికి ఉత్తమ చికిత్స అందిస్తాం





**అనంతపురం నవంబర్ 23 నవభూమిబ్యూరో:** అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో శనివారం సాయంత్రం గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు – ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో మృతి చెందిన, గాయపడి చికిత్స పొందుతున్న బాధితుల కుటుంబ సభ్యులను అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ జగదీష్, తదితరులు పరామర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై అనంతపురం నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఒక లారీని తప్పుదారిలో ఓవర్టేక్ చేస్తూ స్పీడ్ బ్రేకర్లు ఉన్నా సరే నెమ్మదిగా వెళ్లకుండా ముందుకు వెళ్లడం వల్ల ఎదురు నుంచి వస్తున్న అపె ఆటో.. అందులో 13 మంది ప్రయాణికులు, డ్రైవర్ తో పాటు టర్న్ తీసుకోవడంలో వారికి బస్సు కనిపించకపోవడం వల్ల దురదృష్టకరమైన ఒక ప్రమాదం జరిగిందన్నారు. బస్సు – ఆటో ఢీకొన్న ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు చనిపోగా, మిగిలిన వారిని ఆసుపత్రికి వెంటనే తరలించడం జరిగిందన్నారు. ప్రమాదంలో ఎక్కువ గాయపడిన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో మరో ముగ్గురు చనిపోయారని, ప్రమాదంలో మొత్తం ఏడుగురు చనిపోయారని, మరొకరికి సీరియస్ గా ఉంటే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎంపీ, తాను జిల్లా ఎస్పీ పరామర్శించడం జరిగిందని, సీరియస్ గా ఉన్న వ్యక్తిని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నగరంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. మృతి చెందిన బాధితుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడం జరిగిందని, ప్రమాదం విషయమై రాష్ట్ర ఆర్థిక %ఉ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారికి తెలియజేయడం జరిగిందని, వెంటనే ప్రమాదంలో చనిపోయిన ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం నుంచి పరిహారం ప్రకటించడం జరిగిందన్నారు. ప్రమాదంలో మృతిచెందిన, గాయపడిన వారి కుటుంబ సభ్యుల వివరాలు అన్ని సేకరిస్తున్నామన్నారు. ప్రస్తుతానికి ప్రమాదంలో గాయపడిన వారికి మంచి చికిత్స అందించడం పై దృష్టి పెట్టడం దృష్టి పెట్టడం జరిగిందని, సీరియస్ గా ఉన్న ఒకరిని ఎంతో కష్టపడి మంచి ప్రయత్నం చేసి అతనిని కాపాడడం, మిగిలిన నలుగురికి చిన్నపాటి దెబ్బలు తగలడంతో వారికి జిజిహెచ్ లోనే చికిత్స జరుగుతుందన్నారు. బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరిగిందని, వారు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని కోరడం జరిగిందని, గాయపడిన మంచి చికిత్స అందించాలని కోరారని, ఖచ్చితంగా బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ విషయమై జాయింట్ ఇన్స్పెక్షన్ కూడా జిల్లా ఎస్పీ డిటిసి, పోలీస్, రవాణా, రెవిన్యూ అధికారులతో పూర్తి చేశారని, వచ్చే వారంలో జరిగే రోడ్డు భద్రత సమావేశంలో ప్రతి బ్లాక్ స్పాట్ ని కూలంకుషంగా సమీక్ష చేసి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు – ఆటో ఢీకొన్న జరిగిన ప్రమాదం చాలా దురదృష్టకరమన్నారు. ఈ ప్రమాదంలో ఏడు మంది మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఎల్లుట్ల నుంచి వచ్చి కూలీనాలి పని చేసుకుంటున్న వారు చనిపోవడం విచారకరమని, ప్రమాదంలో గాయపడిన వారికి ఉత్తమ చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మెరుగైన చికిత్స అందించేందుకు నగరంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రికి బాధితులను తరలించేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఖచ్చితంగా గాయపడిన వారికి మంచి వైద్యం అందించి వారిని కాపాడుకునే విధంగా చూస్తున్నామన్నారు. ప్రమాదం విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, సీఎం ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయలు చొప్పున పరిహారం ప్రకటించడం జరిగిందన్నారు. అందరికీ న్యాయం చేసేందుకు, బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. బాధితుల కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ప్రమాదంలో ఎవరైనా తల్లిదండ్రులను కోల్పోతే వారికి ఉద్యోగం వచ్చేలా చూస్తామని, బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందించే సహాయ సహకారాలు అందేలా చూస్తామని తెలిపారు. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ పై, ప్రమాదాన్ని తప్పుదారి పట్టించిన వారికి శిక్షపడేలా చూస్తామన్నారు.అంతకుముందు బాధితులు, వారి కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్, ఎంపీ మాట్లాడారు. ప్రమాదంలో గాయపడి సీరియస్ గా ఉన్న వారిని సవేరా ఆస్పత్రికి తరలించాలని ఆర్డీవో, తహసీల్దారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని, ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఖచ్చితంగా ప్రతి ఒక్క బాధ్యత కుటుంబాన్ని ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. ఆత్మారాం, సిఐ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# గళం విప్పి.. సమస్యలు చెప్పి

**ఒంగోలు, నవభూమి** ఈసారి అసెంబ్లీ సమావేశాలలో జిల్లాకు చెందిన అధికారపార్టీ ఎమ్మెల్యేలు గళం విప్పారు. తమ ప్రాంతాలకు సంబంధించిన అంశాలను సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కొన్నింటిపై సానుకూల సమాధానాలు రాబట్టారు. అదేసమయంలో వెలిగొండతోపాటు ఇతర సాగునీటి వనరులకు వాస్తవానికి దగ్గరగా బడ్జెట్లో నిధులు కేటాయింపుతో ఊరట లభించింది. కనిగిరి ప్రాంతంలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు ఒప్పందం ప్రభుత్వ స్థాయిలో కుదరడం మరింత ఉపకరించే విషయం. మరోవైపు తమ అధిష్ఠాన ఆదేశానుసారం జిల్లాకు చెందిన ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు ఈ విడత సమావేశాలకు గైర్హాజరయ్యారు. చివరిరోజు సమావేశాల సందర్భంగా జరిగిన శాసనసభా కమిటీల ఎన్నికలలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఎం.అశోక్‌రెడ్డిలకు స్థానం లభించడం విశేషం. సాధారణంగా శాసనసభా సమావేశాలు అత్యంత కీలకం కాగా అందులో బడ్జెట్ సెషన్‌కు మరింత ప్రత్యేకత ఉంటుంది. గత వైసీపీ పాలనలో జిల్లా నుంచి ఇలాంటి చొరవ అధికారపక్షం నుంచి పెద్దగా కనిపించకపోగా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో టీడీపీ ఎమ్మెల్యేలు చొరవగా వ్యవహరించారు. జిల్లాలోని ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో మంత్రి డాక్టర్ స్వామితో సహ ఆరుగురు టీడీపీ వారు ఉండగా ఇద్దరు వైసీపీకి చెందిన వారు ఉన్నారు. ఈ సమావేశాలను బహిష్కరించాలని వైసీపీ అధిష్ఠానం నిర్ణయించడంతో ఆ పార్టీకి చెందిన శివప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌లు సభకు హాజరుకాలేదు. ఇక టీడీపీకి చెందిన మంత్రి స్వామితోపాటు మిగిలిన ఐదుగురు ఎమ్మెల్యేలు 11 రోజులపాటు సాగిన సమావేశాల్లో పాల్గొన్నారు. మంత్రి ప్రభుత్వం తరపున ఇటు శాసనసభలో, అటు శాసనమండలిలోనూ తన శాఖాపరమైన అంశాలపై సమాధానాలు.